రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సొసైటీల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని గురువారం బండారులంక పిఏసిఎస్ అధ్యక్షులుగా కండి బోయిన సూర్య, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ ఆనందరావు వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీ నారాయణ, అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, చింతా శంకరమూర్తి, మాడ మాధవి తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షులు సూర్య, డైరెక్టర్లను ఎంఎల్‌ఏ ఆనందరావు అభినందన

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్
- గోదావరికి పెరుగుతున్న వరద ప్రవాహం
- నీటమునిగిన కాజ్‌వేలు, కూరగాయల, పండ్ల తోటలు

ప్రజాశక్తి - మామిడికుదురు

గోదావరి నది పరీవాహక ప్రాంతం నుంచి ఉధతంగా వస్తున్న వరద దృష్ట్యా గోదావరి నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. పాశర్లపూడి కరకట్ట దిగువన ఉన్న అప్పనపల్లి కాజ్ వే వద్ద వరద ఉధృతిని గురువారం ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగా తీరప్రాంత ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వాతావరణ, స్థానిక అధికారుల హెచ్చరికలకు అనుగుణంగా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. అధికారులు వరద హెచ్చరికలకు అను గుణం గా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. వరద ఉధతి పెరిగినట్లు యితే కొన్ని ప్రాంతాలలో రహదారులు నీటిలో మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. తీర ప్రాంత వాసులు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాలే తప్ప అవసరంగా సంచరించరాదని ఆయన సూచించారు. ముంపు బాధితుల తరలింపు పునరావాస కేంద్రాల నిర్వహణపై అధి కారులు దృష్టి పెట్టాలన్నారు. వరద ప్రమాద హెచ్చ రికలకు అనుగుణంగా ఏ ఏ గ్రామాలు ముంపు బారిన పడతాయో ఆయా గ్రామాలలో ముంపు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీల్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి, డిఎల్‌డిఒ వేణుగోపాల్, డిప్యూటీ ఎంపిడిఒ అడబాల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మినారాయణ, ఎం.వెంకన్న బాబు, అప్పనపల్లి గ్రామ కార్యదర్శి వి. వెంకట రమణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** గోదావరి నది ఉధతంగా ప్రవహిస్తున్న దశ్య బొబ్బర్లంక కాటన్ బ్యారేజీ వద్ద ఒకటవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో అధికారులంతా అప్రమత్తం అవ్వాలని కొత్తపేట ఆర్‌డిఒ పి. శ్రీకర్ అన్నారు. గురువారం బొబ్బర్లంక వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. తహశీల్దార్ టి. రాజేశ్వరరావుకు పలు సూచన ఇచ్చారు. అనంతరం పిచ్చుకలంక నివాస కుటుంబాలను వరద ఉధతంగా ప్రవహిస్తున్న దశ్య సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో ఆయన సమీక్షించారు అధికారులంతా గ్రామాల్లో ఉండాలని ఆయన ఆదేశించారు.

అప్పనపల్లి కాజ్ వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

కోటిపల్లి-సుందరపల్లి మధ్య ఏటిగట్టును పరిశీలిస్తున్న తహశీల్దార్

రేగులంక వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ఏటిగట్ల పరిశీలన

రామచంద్రపురం: భారీ వర్షాలకు గోదావరిలో వరద నీటి ఉద్ధృతి కొనసాగుతుంది. కోటిపల్లి వద్ద గోదారమ్మ నిండు కుండ ను తలపిస్తుంది. ఎప్పటికీ లంకలు జలదగ్బంధంలో చిక్కుకున్నాయి. గత రెండు నెలలుగా రేవులో పడవ ప్రయాణాలు నిషేధం కొనసాగుతుంది. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నారు. గోదావరిలో వరద నీటి ప్రవాహం పెరుగుతున్న సమయంలో ఏటిగట్లను తహశీల్దార్ బండి మృత్యుంజయరావు గురువారం సాయంత్రం పరిశీలించారు. ఆయన కన్సర్వెన్సీ అధికారులతో కలిసి కోటిపల్లి సుందరపల్లి మధ్య బలహీనంగా ఉన్న ఏటిగట్లను పరిశీలించారు. కోతకు గురైన ఏటిగట్ల వద్ద గ్రావెల్, ఇసుక మూటలు వేయించారు. అప్రమత్తంగా ఉండాలని వీఆర్వోలకు సూచించారు. ఆయన వెంట నరాల వెంకట్రావు, కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా తదితరులు ఉన్నారు. **కపిలేశ్వరపురం:** గోదావరి వరద ఉధృతిని తహశీల్దార్ జి.శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పుష్కర ఘాట్ వద్ద పరిస్థితిని సమీక్షించారు. ప్రస్తుతం కపిలేశ్వరపురం, తాతపూడి, కోరుమిల్లి, పుష్కర ఘాట్లకు వరదనీరు చేరింది. లంక గ్రామాల్లో వరద పరిస్థితిని శ్రీనివాసు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట డిడి కె.జానకిరామయ్య, సీనియర్ అసిస్టెంట్ వై శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ సత్తిబాబు,వీఆర్‌ఏ,పాల్గొన్నారు.

మెరక ప్రాంతాలకు పశువులను తరలించండి

కొత్తపేట: వరద ఉధృతి కారణంగా పశువులను మెరక ప్రాంతాలకు తరలించాలని జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కె.వెంకట్రావు రైతులకుసూచించారు గురువారం వానపల్లి లంక ప్రాంతాల్లో పర్యటించి రైతులకు ముందుగా ఎండిగడ్డి పశువుల దాణా సమకూర్చుకోవాలన్నారు. వరదలు వచ్చిన సమయంలో ఉపయోగిస్తే రైతులు ఇబ్బంది పడవలసిన అవసరం ఉండదని ముందుగాతీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. వారి వెంట వానపల్లి వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ మోటూరి రామారావు మరియు పశువైద్య సిబ్బంది పర్యటించారు

వానపల్లిలంకలో పర్యటించిన జిల్లా పశుసంవర్ధక అధికారి

పంటు ప్రయాణం నిలిపివేత

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి రేవు, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంల మధ్యగల గోదావరి పంటు ప్రయాణం వరద ఉదతి కారణంగా అధికారులు నిలిపివేశారు. గోదావరి నది వరద పోటు కారణంగా వశిష్ట గోదావరికి శివారు ప్రాంతమైన సఖినేటిపల్లి రేవు వద్ద గురువారం ఉదయం నుంఎతీ గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమై రాత్రి 9 గంటల వరకూ సాగే, పంటు ప్రయాణంపై స్థానిక అధికారులు కలెక్టర్ మహేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వరద నీరు ప్రమాదకర స్థాయిలో ఉండటంతో ప్రయాణికుల భద్రత దృష్ట్యా పంటు రాకపోకలను నిలిపివేశారు. ఇప్పటికే చించినాడ వారిది మరమ్మతుల కారణంగా నిలిపివే యడంతో ప్రత్యామ్నయ మార్గం సఖినేటిపల్లిరేవుపై ఆధారపడ్డ వాహనదారులకు ఈ నిర్ణయంతో ఇబ్బందులు తలెత్తాయి. ప్రతీ రోజు వందలాది మంది విద్యార్థులు, రోజువారీ కూలీలు వ్యాపారులు ఈ రేవు గుండా ప్రయాణం చేస్తారు. సఖినేటిపల్లి, మలికిపురం, రాజోలు, మామిడికుదురుపాటు అమలా పురం డివిజన్‌లో కార్లు, ద్విచక్ర వాహనదారులు పశ్చిమ గోదావరి జిల్లా, విజయవాడ ప్రాంతా లకు వెళ్లే వాహనదారులంతా ఈ మార్గాలగుండా ప్రయాణిస్తారు.

సఖినేటిపల్లి రేవు - నర్సాపురం మధ్య నిలిచిపోయిన రాకపోకలు

కాజ్‌వేపైకి చేరిన వరద నీటిలో లంక గ్రామాల ప్రజల రాకపోకలు

అయినవిల్లి లంక కాజ్‌వేపైకి చేరిన వరద నీరు

ప్రజాశక్తి - అయినవిల్లి

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద పోటెత్తడంతో దిగువ ప్రాంతాలైన లంక గ్రామాలకు వరద నీరు చేరుతుంది దీంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అయినవిల్లి లంక కాజ్‌వే పైకి భారీగా వరద నీరు చేరడంతో పల్లపులంక, వీరవెల్లిపాలెం, అద్దంకివార్లంక, సానపల్లి లంక,కే పెదలంక గ్రామాలకు రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరద నీరు మరింత పోటెత్తి అవకాశం ఉండడంతో లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే లంకలో ఉన్న గ్రామాల్లో కూరగాయల తోటలు, బొప్పాయి తోటలు నీటముని గాయని పశువులకు పశుగ్రాసం నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు .

మాట్లాడుతున్న కారెం వెంకటేశ్వరరావు

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

తక్షణమే తొలగించిన వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించి వికలాంగుల అందరికీ యథావిధిగా పెన్షన్లు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయం నందు జరిగిన సమావేశంలోకారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్లు కోత విధించడం సిఎం చంద్రబాబు కొత్తేమి కాదన్నారు. సంక్షేమ పథకాలను కోత విధించడంలో చంద్రబాబుకు మరొకరు సాటి లేరని విమర్శించారు . వికలాంగ పింఛన్లను అనర్హత పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా పింఛన్లు తొలగించి వికలాంగ కుటుంబాలను కూటమి ప్రభుత్వం రోడ్డున పడేసిందన్నారు. ధ్రువీకరణ పత్రాల తనిఖీ పేరు చెప్పి వికలాంగులను ఆసుపత్రుల చుట్టూ తిప్పుతూ వికలాంగుల శాతాన్ని తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే పింఛన్లు అన్నీ పునరిద్ధరించాలని లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జి. దుర్గా ప్రసాద్ నాయకులు తాడి శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ముమ్మిడివరంలో అంగన్‌వాడీల నిరసన

కపిలేశ్వరపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరసన

కాట్రేనికోన తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

రావులపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ యూనియన్ పిలుపు మేరకు బ్లాక్ డే గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవహారాలు నిర్వహించిన అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ముమ్మిడివరం: అంగన్ వాడీల కు సమాన పనికి సమాన వేతనంతో పాటు వేతనాలు పెంపు చేయాలని, గ్రాట్యూటీ మంజూరు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తహఖీఎల్దార్ కార్యాలయం ఎదుట గురువారం రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు దేశ వ్యాప్త బ్లాక్ డే పిలుపులో భాగంగా అంగన్ వాడీలు నల్ల చీరలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనకు దుర్గా ప్రసాద్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుడు నిమ్మకాయల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పాము బాలయ్య, అనంతలక్ష్మి, మంగయమ్మ, కనకదుర్గ, రమాదేవి, శ్రీదేవి, అరుణ్ కుమారి, దుర్గాభవాని, విజయలక్ష్మి , సత్యవతి, అంగన్‌వాడీలు, సహాయకులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** వేతనాలు పెంచాలని, పథకాలు అమలు చేయాలని, గ్రాడ్యుటి మార్పులు చేయాలను కోరుతూ ఆల్ ఇండియా పిలుపులో భాగంగా రామచంద్రపురం మండలంలో అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. నిరసనగా నల్ల చీరలు ధరించి ర్యాలీ నిర్వహించారు . పట్టణంలోని రాజగోపాల్ సెంటర్ లో మానవహారం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, అంగనవాడి జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిబాబు, అంగన్‌వాడీ నాయకులు విజయలక్ష్మి కె.జహర, దుర్గ, సూర్య కుమారి చంద్రకళ, లక్ష్మీ రత్న, పద్మ, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. అదేవిధంగా కె.గంగవరం మండలంలోని అంగన్వాడీలు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. **కాట్రేనికోన:** అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా జరుగు తున్న బ్లాక్ డే నిరసన కార్యక్రమంలో భాగంగా మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ సుబ్బలక్ష్మికి వినతి పత్రాలను అందజేశారు. మండల సిఐటియు కన్వీనర్ విత్తనాల రాంబాబు, కో కన్వీనర్ విప్పర్తి మోహన్ రావు మాట్లాడుతూ అంగన్వాడి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో శ్యామల ,తలుపు లమ్మ ,శ్రీదేవి శైలజ ,ఎన్ విజయ్ కుమారి , సుభాషిని,పెద్ద ఎత్తున అంగనవాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** అంగన్ వాడీ లకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, మినీల జిఒ ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గ్రాట్యుటీ జిఒ లో మార్పులు చేయాలని కోరుతూ గురువారం అంగన్‌వాడీ లు ఆందోళన నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు పి.బేబీ గంగారత్నం, సంఘ నాయకులు జె. భద్రకాళి, ఎస్ సుబ్బలక్ష్మి, పి. పరిపూర్ణ, ఎ.సీత, ఎ.భాగ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:**మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ న్యాయమైన డిమాండ్స్ కోసం సి ఐ టి యు ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు కెవివి.సుబ్బలక్ష్మి తహఖీఎల్దార్ కార్యాలయం వద్ద గురువారం బ్లాక్ డే నిర్వహించారు. వారు విలేకరులతో మాట్లాడుతూ అంగన్‌వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ సిహెచ్.విజయశ్రీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వి.యశోదాదేవి, ఎం.విజయలక్ష్మి, జి.అనంతలక్ష్మి, జి.నాగ లక్ష్మి, ఎ.వెంకటరత్నం, ఐ.గిరిజారాణి, ఎ.లక్ష్మి, ఎం.భాగ్య రత్నం తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు**: రాష్ట్ర సిఐటిియు సంఘం పిలుపుమేరకు అంగన్‌వాడీల న్యాయమైన కోరికలు తీర్చాలని మండల అంగన్‌వాడీ సంఘం ఆధ్వర్యంలో గురువారం బ్లాక్ డే సందర్భంగా నిరసన తెలియజేసి, డిప్యూటీ తహశీల్దార్ సుబ్బరాజుకు వినతిపత్రం అందజేశారు. ముందుగా మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేసి, మానవహారం నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే సంఘాలను చర్చలకు పిలవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం నాయకులు యు.సుశీల వెంకటలక్ష్మి, ధనలక్ష్మి, మెర్సి, తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** అమలాపురం మండలం తహశీల్దార్ ఆఫీస్ వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేసి తహశీల్దార్ పి.అశోక్ కు విన్నపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్స్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.అమూల్య,దుర్గ,పార్వతి,మణి మాల, విజయ, ఉమా, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం**: స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ జి.శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం, దుర్గమ్మ

అమలాపురం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఉప్పలగుప్తం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఆలమూరు అంగన్‌వాడీల మానవహారం

ఐ.పోలవరంలో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ ,హెల్పర్స్

ఎంఎంసి ఛైర్‌పర్సన్‌గా భాగ్యశ్రీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం ఎఎంసి ఛైర్‌పర్సన్ గా ఓగూరి భాగ్యశ్రీ గురువారం భాద్యతలు స్వీకరించారు. నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ యార్డు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోని ఛైర్‌పర్సన్ ఛాంబర్‌లో భాగ్యశ్రీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులో ఉంచేందుకు కషి చేశానని హామీనిచ్చారు. ఛైర్‌పర్సన్ భాగ్యశ్రీకి కూటమి నాయకులతో పాటు కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి ఎ.సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ సిహెచ్.జాన్ మోజేష్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చెల్లి అశోక్, గోలకోటి దొరబాబు, దొమ్మేటి రమణకుమార్, గుద్దటి జమ్మి, నాగిడి నాగేశ్వరరావు, గోదాసి పుండరిష్, యలమంచిలి బాలరాజు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న భాగ్యశ్రీ

'కర్మయోగి' పేర ఒత్తిడి సరికాదు

ప్రజాశక్తి - మామిడికుదురు

కర్మయోగి యాప్ లో ఉన్న వీడియో పాఠాలు వీక్షించి తీరాలని గత మే నెల నుంచి ఉపాధ్యాయులపై అధికారులు ఒత్తిడి తేవటం ఏమాత్రం సమంజసం కాదని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్ కేశవ రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. కర్మయోగి పాఠాలు పూర్తి చేయడం లేదని, లిస్టులు గ్రూపులో పెడుతూ తీవ్రమైన ఒత్తిడి తీసుకు రావడం సమంజసం కాదన్నారు. అధికా రులు ఒత్తిడి మేరకు ఇదివరకే పి.4 లో నమోదైన ఉపాధ్యాయులను దత్తత తీసుకున్న కుటుంబాల పట్ల వివరాల కోసం ఫోన్ చేయటం దారుణమని అన్నారు. ఉన్నతాధికారులు, ప్రధానో పాధ్యాయుల ద్వారా విద్యాశక్తి కార్యక్రమం తప్పనిసరని ఒత్తిడి చేయడాన్ని ఖండిస్తున్నా మన్నారు. ప్రకటన చేసిన వారిలో మండల శాఖ అధ్యక్షులు జి.నాగేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బి.పెద్దిరాజు ఉన్నారు.

ముగిసిన కుట్టుమిషన్ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఉపాధి కోసం నిర్వహించిన కుట్టు మిషను శిక్షణా తరగతులు పూర్తయినట్లు ఎంపిడిఒ ఎ.రాజు తెలిపారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శి ంచారు. అలాగే శిక్షణ పొందుతున్న మహిళల ముగింపు ర్యాలీలోనూ పాల్గొని మాట్లాడారు. ఇంతవరకు తయారు చేస్తున్న డ్రెస్‌ల వివ రాలను అడిగి తెలుసుకున్నారు. మీరు పొం దిన ఈ శిక్షణ ద్వారా మీ కుటుంబానికి ఉపాధి మెరుగుపరుచు కోవాలని సూచించారు. మహిళల కోసం ఒక్కొక్క విడతకు ప్రభుత్వం అనేక రకాల పథకాలను విడుదల చేస్తోంద న్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేం దుకు వీలుగా ప్రభుత్వం ఇటువంటి ఉపాధి పనులు కల్పిస్తుందని ఎంపిడిఒ రాజు వివరిం చారు. అనంతరం మహిళ లకు శిక్షణ ఇస్తున్న కేంద్రాన్ని తరచూ సందర్శించి సలహాలు, సూచనలతో తమ విలువైన సేవలు అందించి నందుకుగాను వారంతా కలిసి ఎంపిడిఒ రాజు అభినందించి సన్మానించారు. కార్యక్రమ ంలో కుట్టుమిషన్ టీచర్ కనకదుర్గ, ఆపరేటర్ సాయి కుమారి, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

శిక్షణ ముగింపు ర్యాలీలో ఎంపిడిఒ రాజు

నేరాలు ఘోరాలు

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ

అన్నవరం సత్యనారాయణ స్వామి కొండపై గత నెల 27న కారు డిక్కీ నుంచి బంగారు ఆభరణాలు చోరీ కేసులో నిందితుని పోలీసులు అరెస్టు చేసి భారీగా చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. అల్లవరం మండలం మొగలమూరుకు చెందిన చింతా గణేష్‌ను అరెస్ట్ చేసి వివిధ కేసుల్లో చోరీ చేసిన రూ.93,99,965 విలువైన 989.44 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌పి జి.బిందుమాధవ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నిందితుడు గణేష్ డబ్బు సంపాదన కోసం పుణ్య క్షేత్రాలు, సముద్ర తీర ప్రాంతాల్లో నిలిపిన కార్ల నుంచి బంగారు ఆభరణాలు దోచుకుంటాడని, ఇతనిపై పలు పోలీసు స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు, ఎస్‌బి డిఎస్‌పి కెవి.సత్యనారాయణ, సిఐ బి.సూర్య అప్పారావు, ఎస్ఐలు శ్రీహరి బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

బాణసంచా స్వాధీనం

ప్రజాశక్తి - చాగల్లు

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ.20వేల విలువ చేసే బాణసంచాను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. చాగల్లు గ్రామ శివారులో బుధవారం నిర్వహించిన తనిఖీల్లో వీటిని పట్టుకున్నామన్నారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు.

పేకాడుతున్న 8 మంది అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మీనానగరం గ్రామ శివారులో బుధవారం రాత్రి దాడులు చేసి పేకాడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేశామని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. వారి నుంచి రూ.3,970 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామనిత ఎలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

స్కూల్ బస్సు డ్రైవర్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

ప్రజాశక్తి-కడియం

మద్యం తాగి స్కూల్ బస్సు నడుపుతున్న వ్యక్తిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. మాధవరాయుడు పాలెం పంచాయతీ గుబ్బల వారి పాలెం గ్రామం మలుపు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. హుకుంపేట జాతీయ రహదారి నందు గల ఒక ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ మద్యం తాగినట్టు గుర్తించారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. మరో డ్రైవర్‌తో విద్యార్థులను ఇళ్లకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని, ఈ విషయాన్ని పాఠశాలల యాజమాన్యానికి తెలిపామని సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి గ్రామం పల్లంట్ల రోడ్డులోని పేకాట శిబిరంపై పోలీసులు దాడులు చేసి పేకాడుతున్న 8 మంది అరెస్టు చేశామని ఎస్ఐ ఐ.సుబ్రహ్మణ్యం తెలిపారు. పల్లంట్ల రోడ్ లోని పోలవరం కాలువ గట్టు శివారు పొదల్లో ఆడుతుండగా దాడి చేసి పట్టుకున్నామన్నారు. వారి నుంచి రూ.15,420 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరంతా దేవరపల్లికి చెందిన వారేనని తెలిపారు.

అదృశ్యమైన మహిళ ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి-గండేపల్లి

అదృశ్యమైన గండేపల్లి గ్రామానికి చెందిన యువతి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. ఆమె అదృశ్యంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సాంకేతిక పరిజ్ఞానంతో జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్ఐ యువి.శివ నాగబాబు ప్రత్యేక టీములు ఏర్పాటు చేశారు. ఆ యువతిని హైదరాబాద్ దిల్‌షుక్‌నగర్‌లో కనుగొని గండేపల్లికి తరలించినట్టు సిఐ శ్రీనివాస్ తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

కొత్తపల్లికి చెందిన యువకుడు గురువారం గొలగంట నూతిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఇనుమర్తి మహేష్ (25) కొత్తపల్లిలో ఉన్న గొల్లగుంట మంచిరు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతకాలం ఉప్పాడలోని వస్త్ర దుకాణంలో పని చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. అనారోగ్యం కారణంగా ఉద్యోగం మానేశాడు. వైద్యానికి అధిక సొమ్ములు వెచించలేక మనస్తాపంతో మహేష్ ఆత్మహత్యకు పాల్పడడంపై స్థానికులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా విలపించారు.

ఏటిలో మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

కోనపాపేటకు చెందిన మత్స్యకారుడు ఎర్రిపల్లి నూకరాజు ఏటిలో చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. పారతిప్పలో నీరు పారే ఏటిలో వేటాడేందుకు వెళ్లిన నూకరాజు గల్లంతయినట్లు స్థానికులు తెలిపారు. గడిచిన నాలుగు రోజుల కిందట చేపల వేట కోసమని పారతిప్ప వెళ్లేడని వరదల నేపథ్యంలో అధికంగా ప్రవహిస్తున్న నదిలో వేట సాగిస్తుండగా బోటు వలతోపాటు నూకరాజు గల్లంతైనట్టు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

దిండి - చించినాడ బ్రిడ్జిపై రాకపోకలు యథాతథం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

దిండి - చించినాడ వారధి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా దిండి, పశ్చిమగోదావరి జిల్లా చించినాడల మధ్యగల వశిష్ట గోదావరి వంతెనపై రాకపోకలను యథాతథంగా ప్రారంభించారు. ముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల ఆగష్టు 21, 22, 23 తేదీలలో వారధి మరమ్మతేల కొరకు రాకపోకలను పూర్తిగా నిలిపివేసినట్లు ప్రకటించారు. అయితే గోదావరి నది వరద ప్రవాహం తీవ్రంగా ఉండటంతో సఖినేటిపల్లి రేవు నరసాపురంల మధ్య గల మాధవాయిపాలెం ఫెర్రీలో పంటు రాకపోకలను నిలిపివేయాల్సి వచ్చింది. ఈ రెండు మార్గాలు నిలిపివేయడంతో, ముఖ్యంగా రాజోలు నియోజకవర్గం ప్రజలకు పశ్చిమగోదావరి జిల్లా వైపునకు రోడ్డు మార్గం పూర్తిగా నిలిపివేసినట్లయింది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యాపార, ఉద్యోగస్తులు, వాహనదారులు ఇబ్బందులు దృష్ట్యా రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ కలెక్టర్ మహేష్‌కుమార్‌ని సంప్రదించారు. వరద ప్రభావం తగ్గే వరకు వారిది మరమ్మతులు పనులను వాయిదా వేసి, రాకపోకలకు అనుమతి ఇవ్వాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. దీంతో వారధి మరమ్మతు పనులను కలెక్టరు ఆదేశాలు మేరకు అధికారులు వాయిదా వేసి రాకపోకలకు అనుమతించారు. వాహనాలు, కార్లకు, లైట్ మోటర్‌వెహికల్‌కు మాత్రమే అనుమతి ఇవ్వగా, ఇతర, భారీ వాహనాలకు అనుమతి లేదు.

సమన్వయంతో బాధ్యతలు నిర్వహించాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గోదావరి వరద పోటెత్తుతున్న నేపథ్యంలో మండల స్థాయి అధికారులంతా సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వహించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి సివిల్ సప్లైస్ డిఎం పి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వరదలకు సంబంధించి మండల స్థాయి అధికారులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఆర్‌డిఒ అఖిల, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. వదల పట్ల ఏర్పాట్లు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద ఉధృతి వల్ల నదిలోకి పుల్లలు తీసేటందుకు వెళ్లినవారిని ఎవ్వరిని అనుమతించవద్దని ఆర్‌డిఒ సూచించారు. లంక గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలో పోలీస్ సిబ్బందిని నియమించినట్లు ఎస్ ఐ హరీష్ కుమార్ తెలిపారు. 3వ ప్రమాదక సూచిక వస్తేనే గాని పశువులకు ఇబ్బంది ఉండదని లంక గ్రామాల ప్రజలు చెబుతున్నట్లు ఆలమూరు పశుసంవర్ధక శాఖ ఎడి అనిత తెలిపారు. సమావేశంలో ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ శ్రీనివాస్, ఇఒపిఆర్‌డి మోహన్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్, విద్యుత్ తదితర శాఖలకు అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సర్పంచ్ ఇసుకపట్ల జయమణి సూచించారు. చల్లపల్లి పంచాయతీ చింతల చెరువు అంగన్ వాడీ కేంద్రం నెం.294 గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎఎస్ఐ ఇసుకపట్ల నాగూర్, మాజీ ఎంపిటిసి బూసి బుజ్జిదొర, ఇసుకపట్ల బాబులు కుర్చీలు, స్కూలు బ్యాగ్‌లు, గ్లాసులు బహూకరించారు. వీటిని గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ జయమణి చిన్నారులకు అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.ప్రసన్న, రిటైర్డ్ ఎఎస్ఐ ఇసుకపట్ల నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం ప్రారంభం

ప్రజాశక్తి - కొత్తపేట

మండలం దేగలవారిపాలెం వంతెన వద్ద గుమ్మడి జాన్ విక్టర్ నిర్మించిన శ్యామల గార్డెన్స్ కళ్యాణ మండపాన్ని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి, వెంకటేశ్వరరావు, రెడ్డి రామకృష్ణ, కంఠంశెట్టి చంటి, తులా రాజు, రెడ్డి శ్రీనివాస్, సరేలా రాజబాబు, సూరవారపు రామకృష్ణ, గోలకోటి సత్తిబాబు, కోటిపల్లి పండు, అడపా ఆనంద్, పాస్టర్స్ చిరంజీవి రాజు, అడపా ప్రసాద్ కూటమి నాయకుల పాల్గొన్నారు.

వరి సాగులో మెలకువలు తప్పనిసరి

ప్రజాశక్తి - ఆలమూరు

వరి సాగులో రైతులు మెలకువలు తప్పనిసరిగా పాటించాలని ఎడిఎ సిహెచ్‌కెవి.చౌదరి, ఏరువాక శాస్త్రవేత్త నందకిషోర్ అన్నారు. మోదుకూరు గుమ్మిలేరు పరిధిలోని వరి చేలను స్థానిక రైతులతో కలసి క్షేత్రస్థాయి పరిశీలన గురువారం వారు చేశారు. అనంతరం రైతులకు పలు సలహాలు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చుండ్రు శ్రీనివాస్, దాయన నాగేశ్వరరావు, ఏవో బి.మీనా, విఎఎ రవికుమార్, రైతులు పాల్గొన్నారు. వరిలో వచ్చే తెగుళ్లను రసాయనక క్రిమిసంహారక మందులకు బదులు కషాయాలు ఉపయోగించి నిర్మూలించ వచ్చని మండల వ్యవసాయాధికారి సద్గురు మూర్తి తెలిపారు. కె.గంగవరం మండలం కుందూరులో యాజమాన్య పద్ధతులపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నీటి సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల పాలకవర్గాల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెనికేరు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, శ్రీ బాల త్రిపుర సుందరి ఇష్టకాంతిశ్వర స్వామి దేవస్థానాల పాలకవర్గం ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ పాలకవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆలయాల ఇఒ ఎంఎస్ఆర్ కృష్ణ, పారిశ్రామిక వేత్త ఈదర చిన్నబాబు, సర్పంచ్ సంగీత సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

చవిత ఉత్సవ కమిటీలకు సూచనలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర పోలీస్ స్టేషన్ లో గురువారం నిర్వహించిన సమావేశంలో వినాయక ఉత్సవాల కమిటీలకు మండపేట రూరల్ సిఐ దొరరాజు పలు సూచనలు చేశారు. చవితి ఉత్సవాలు ఎదుటివారికి ఇబ్బంది కలిగించేలా ఉండకూడ దన్నారు. కార్యక్రమంలో అంగర ఎస్ఐ హరీష్‌కుమార్, కమిటీ నిర్వాహకులు, యువకులు, ప్రజలు, పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సిహెచ్.రాజేష్ సూచించారు. గొల్లవిల్లి చవితి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమాలపై ఉత్సవ కమిటీలతో సమావేశం నిర్వహించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

నగదు అందజేస్తున్న నరసింహారావు

టెన్త్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కుదప బాపనమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మండలంలోని అంకంపాలెం కెవిఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 2024- 25 సంవత్సరం టెన్త్ పరీక్షలో ముగ్గురు విద్యార్థిని,విద్యార్థులు ప్రతిభ చూపారు. వీరికి అంకంపాలెం గ్రామంలో కుదప బాపనమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గుబ్బల కావ్య సాయి జానకి రూ.10 వేలు, సింగడాల రామసంజన రూ.6వేలు, పాలా పవన్‌కుమార్‌కు రూ.4వేలను ట్రస్టు నిర్వాహకులు కరటూరి నరసింహారావు విద్యార్థులకు అందజేశారు. 12 ఏళ్లగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఆర్థిక సాయం ఆయన అందజేస్తున్నారు.

అమరావతి ఛాంపియన్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమరావతి ఛాంపియన్ షిప్ కప్ పోటీలకు భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను ఆ పాఠశాలలో గురువారం ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి, హెచ్ఎ ,నూకల సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ నడింపల్లి పద్మనాభన్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గంబూషియా చేపలతో దోమల నిర్మూలన

ప్రజాశక్తి - అయినవిల్లి

దోమల ఉత్పత్తి జరగకుండా వాటిని నివారించేందుకు గంబుషియా చేప పిల్లలను వదిలినట్లు సర్పంచ్ కుడిపూడి శాంతవతి తెలిపారు. గురువారం సిరిపల్లి పంచాయతీ పరిధిలో గల వాడకుండా ఉన్న బావిలో, మురికి గుంటల్లో ఈ చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుంచే నాని, కార్యదర్శి ఎ.ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - మామిడికుదురు

కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సాధనకై ఈనెల 25న విజయవాడలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలంటూ వారు పిలుపు నిచ్చారు. గురువారం ఉద్యోగులు మామిడికుదురు ఎంఆర్ సి కార్యాలయము వద్ద మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. 2004 ముందు నోటిఫై చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు.

ప్లాస్టిక్, రీసైక్లింగ్ పేపర్లతో అనారోగ్య సమస్యలు

ప్రజాశక్తి - అంబాజీపేట

హోటల్, వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఎంపిడిఒ, సర్పంచ్, కార్యదర్శి

ప్లాస్టిక్ పేపర్, రీసైక్లింగ్ పేపర్లలో ఆహార పదార్థాలు తినుట వలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని డిప్యూటీ ఎంపిడిఒ కె.శ్రీనివాస్ వివరించారు. పుల్లేటికుర్రులో సర్పంచ్ జల్లి బాలరాజు ఆధ్వర్యంలో శానిటేషన్ చర్యలలో భాగంగా పంచాయితీ, ప్రజారోగ్య సిబ్బంది గురువారం సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్లాస్టిక్ పేపర్లలో ఆహార పదార్థాలు తినుట, వాడుట వలన కలుగు అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. వాటి స్థానే అరటి ఆకులు, ఎండి ఆకులు పంచుతూ వాటిని వినియోగించాలని లేకపోతే అపరాధ రుసుములు విధించి ప్లాస్టిక్ మెటీరియల్ స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, ఆరోగ్య సిబ్బంది పి.ఏసుబాబు, ఎంపిహెచ్ఎ(ఎం) ఎస్‌కె.సైనా, ఎంఎల్‌హెచ్‌పి కె.అరుణ, ఎంహెచ్ఎల్‌పి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

జడ్‌పిటిసి సభ్యుని కుటుంబానికి జగ్గిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పరామర్శిస్తున్న జగ్గిరెడ్డి, పిల్లి సూర్యప్రకాష్

ఇటీవల మృతి చెందిన రామచంద్రపురం జడ్‌పిటిసి సభ్యుడు మేర్నీడి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను గురువారం వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్, ఎంపిపి అంబటి భవాని, మహిళ విభాగం నాయకులు ఎల్లమిల్లి సతీష్ కుమారి, పార్టీ నాయకులు పంపన సుబ్బారావు, వాసంశెట్టి శ్యామ్, యనమతుల సర్పంచ్ పివివి.రమణ, పెమరెడ్డి మురళీకృష్ణ, దడాల్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

వికలాంగులను ఇబ్బందులకు గురిచేస్తున్న 'కూటమి'

ప్రజాశక్తి -అమలాపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలోని వికలాంగులకు అనేక ఇబ్బందులకు గురి చేస్తోందని జిల్లా వికలాంగుల సంక్షేమ సేవా సంఘం మాజీ గౌరవాధ్యక్షులు, వైసిపి నాయకులు వంటెద్దు వెంకన్న నాయుడు అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ వికలాంగులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని అండగా నిలుస్తామని పింఛన్లు పునరుద్ధన జరిగే వరకు పోరాడుతామన్నారు. స్థానిక వడ్డిగూడెంకు చెందిన మెండి గంగాభవాని అనే వికలాంగురాలు రూ.15 వేల పింఛను అందుకొని దాన్ని మరలా తగ్గించి ఇస్తున్న తరుణంలో అనారోగ్య పరిస్తితులలో ఆర్థిక పరిస్థితికి కుంగిపోయి బుధవారం మరణించిందన్నారు. గంగాభవాని మృతి పట్ల వికలాంగుల సంక్షేమ సేవా సంఘం నాయకులు నాగవరపు పరుశురాముడు తదితరులు సంతాపం తెలిపారు.

అర్హులకు పింఛన్లు అందించాలి

అయినవిల్లి : ప్రభుత్వం పునరాలోచించి అర్హులైన వికలాంగులకు పింఛన్లను అందించాలని పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక్క పి.గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండ లాల్లో ఒక్కో మండలంలో సుమారుగా 150 నుండి 200 వరకు అర్హత కలిగిన వికలాంగులకు పింఛ న్లను రద్దు అయ్యాయన్నారు. జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరు అర్హత కలిగిన వికలాంగులకు ప్రభు త్వం పునరాలోచించి అర్హులకు పింఛన్లను ఇవ్వాలని కోరారు.

పింఛన్ల తొలగింపు

రామచంద్రపురం: రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల వెరిఫికేషన్‌లో భాగంగా రామచంద్రపురం మండలంలో మొత్తం 145 వికలాంగు పింఛన్లను తొలగించారు. వీటితోపాటు 27 పింఛన్లను వృద్ధాప్య పింఛన్లుగా మార్పు చేశారు. అదేవిధంగా కె.గంగవరం మండలంలోని తొలగించిన పింఛన్లు వికలాంగు పింఛన్లు 116 కాగా వద్ధాప్య పింఛన్లుగా 19 మార్పు చేశారు. ఏ ఏ గ్రామాల్లో ఎన్ని పింఛన్లు తొలగించామనే లిస్టులను ఆయా గ్రామపంచాయతీలకు మండల పరిషత్ నుండి అందజేశారు.

200 మంది పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - కొత్తపేట

టిడిపి యువ నాయకులు, ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట పరిసర ప్రాంతాల ప్రజలకు సుమారు వందల మందికి అన్నదానం చేశారు. గురువారం కొత్తపేటల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆలయంలో, అర్చనలు నిర్వహించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మొక్కలు నాటారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్, పళ్ళు పంపిణీ చేశారు. కొత్తపేట సెంటర్లో గల ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సంజీవ్ భారీ కేక్ కట్ చేశారు. అందరికీ స్వీట్లు పంచారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సంజీవ్ అభిమానులు పాల్గొన్నారు.

జెఎసికి ప్రవాస భారతీయుల మద్దతు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గం కాకినాడ జిల్లాలో విలీనం కోసం అమెరికా ప్రవాస భారతీయుల మద్దతు తెలిపారు. నియోజకవర్గ అఖిలపక్ష జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజా ఉద్యమానికి అమెరికా ప్రవాస భారతీయులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రామచంద్రపురం విలీనం అయ్యే వరకు పోరాటం ఆగదని అమెరికా ప్రవాసులు స్పష్టం చేశారు. ప్రవాస భారతీయుల పక్షాన మార్ని సుబ్బారావు, రవి రిమ్మలపూడి, రామ్ గరికిపాటి, తదితర నాయకులకు గురువారం జెఎసి ధన్యవాదాలు తెలిపింది.

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, EAST GODAVARI, RAJAMAHENDRAVARAM
(In the matter of Minors 1) Chindram Manohar Varma aged 7 years and 2) Chindram Nihaswi, aged 3 years.)
GUARDIAN O.P.NO.82 OF 2025
Between:-
Chindram Sridevi. ...Petitioner
AND
None ...Respondents
Where as the petitioner filed the above petition under Section 29 of the Guardian and Wards Act, seeking permission to sell the minors 1/12th undivided and unspecified interest each in the petition schedule property at not less than Rs.17,20,000/- per acre and to deposit the proceeds of the minors in any Nationalized Bank in the shape of Fixed Deposit or in any manner which the Hon ble Court may direct.Hence, Persons having objection for grant of such relief may state their objections in writing before the Hon'ble VIII Additional District Judge's Court, East Godavari, Rajamahendravaram **at 10.30 A.M. on 19-09-2025.**
PETITION SCHEDULE
East Godavari District, Korukonda Sub Registry, Korukonda Mandal, Burugupudi village:
Item-1:-L.P.No. 1852 Corresponding to previous S.No. 464/2C, an extent of Ac.1.0930 bounded by.
East: Property of Kukkala Raju.
South: Property of Bade Annapurna.
West: Property of Bheri Narasimhulu and others.
North: Pushkar canal.
Item-2. L.P.No.1855 corresponding to previous S.No.464/2A of an extent of Ac.0.1830 bounded by.
East : Land of Kukkala Raju
South : Pushkar Canal.
West : Property of Bheri Narasimhulu
Nortth: Road
Ch.Prabhakar Rao
Advocate for Petitioner
Rajamahendravaram rajamahendravaram
Date. 21-08-2025 Ph.08832444780

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
రాజమహేంద్రవరం,
Creditor I.P.No.19/2025
Between:-
Samudrala Veera Venkata Satyanarayana ...Petitioner
And
1. Pachipulusu Rambabu, so of Bala Subbayya, aged 50 years, Business, D.No.5-50/A, RAJANAGARAM Village and Mandal, E.G.Dt.,
2. Samudrala Venkateswara Rao, son of Ramayya, aged 76 years, D.No.5-50, E.G.Dt., RAJANAGARAM village and Mandal,
3. Pachipulusu Govinda Rao, son of Bala Subbayya, aged 54 years, D.No.5-65, RAJANAGARAM village and Mandal, E.G.Dt.,
4. Pachipulusu Veera Venkateswara Rao, Bala Subbayya, D.No.5-65, RAJANAGARAM village and aged 47 years, Mandal, E.G.Dt.,
5. Atmakuri Dhanalakshmi, wife of Seshayya, aged 52 years, D.No.8-31, Main Road, RYALI Village, Atreyapuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District. ...1,2,3,4,5,Respondents
పై గ్రంథములో 1వ ప్రతివాది,మరియు 3నుండి5 ప్రతివాదులు 2వ ప్రతివాదికి రాయించి ఇచ్చిన రిజిస్టర్డ్ క్రియదస్తావేజు నెం.2356/2025 దీ.19-03-2025 SRO రాజానగరం సబ్ రిజిష్ట్రారులో రిజిష్టరు కాబడిన సదరు దస్తావేజు చెల్లదని మరియు 1వ ప్రతివాదిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పిటిషనర్ పై కోర్టులో గ్రంథము దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైన పై గ్రంథములో అభ్యంతరములు ఉన్న ఎడల దీ.29-08-2025 తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30గం॥లకు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనిచో కోర్టు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.
(By Order of Court)
G.V.V.Satyanarayana
Advocate
Rajahmundry Rajahmundry
20-08-2025. Cell.9441814314

NAME CHANGE
I, **VADAPARTHI SATHYA (Old Name)**, W/O.VEERABHADRA RAO, D.No.18-7-46, Samalkota, Kakinada District, Andhra Pradesh -533440. I have changing my name from **VADAPARTHI SATHYA (Old Name)**, to **VADAPARTHI SATYA (New Name).** Hence forth I am being called as VADAPARTHI SATYA For all purpose.

మార్కులలిస్టు పడిపోయినది
తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం నిడదవోలు గ్రామానికి చెందిన **కొల్లి సౌమ్య (KOLLI SOUMYA)** తండ్రి, **కొల్లి నాగభూషణం (KOLLI NAGA BHUSHANAM)** అను నేను నా యొక్క 10వ తరగతి మార్కులలిస్టును ఫోటోకాపీ తీసుకొనుటకు జిరాక్స్ సెంటర్‌కు వెలుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. **10 th Marksheet Reg.No.1530119291** కలదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు, ఫోన్ నెంబరుకు తెలుపగలరు.
కొల్లి.సౌమ్య
తండ్రి. నాగభూషణం
డోర్.నెం.10-11-13/1, బస్‌స్టాండ్ రోడ్
నిడదవోలు, తూర్పుగోదావరి జిల్లా,ఆంధ్రప్రదేశ్
సెల్.9154357607

డాక్యుమెంట్స్ పడిపోయినవి
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం సామంతకుర్రు ఎస్ పల్లిపాలెం గ్రామానికి చెందిన పశ్చిమాల లీలాప్రసాద్ S/o. వీరాస్వామి కు చెందిన సామంతకుర్రు రెవెన్యూలో **65 1/2** సెంట్లు జిరాయితీ పల్లం భూమి కలదు. డాక్యుమెంట్ నెంబర్ 23/2001న సర్వే నెంబర్ 6/3లో **4 1/2** సెంట్లు, 6/3C లో 30 సెంట్లు, 8/4లో 31 సెంట్లు మొత్తం **65 1/2** సెంట్లు,భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ పడిపోయినవి. **దీ.14-07-2025** తేదీన డాక్యుమెంట్స్ తీసుకుని ఇంటివద్ద నుండి గుడ్డివాని చింత వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
పశ్చిమాల లీలాప్రసాద్,
S/o. వీరాస్వామి,
సామంతకుర్రు, ఎస్.పల్లిపాలెం
అల్లవరం మండలం, సెల్.9963465230

పాస్‌పోర్ట్ పడిపోయినది
గిడ్ల విజయలక్ష్మి, భర్త వీర వెంకట సత్యనారాయణ, కొమానపల్లి పంచాయతీ, ముమ్మిడివరం వాసిని. దీ02-08-2025న నేను నా పాస్‌పోర్ట్ **నెం.ఎల్ 9997494** గల పాస్ పోర్ట్ ను మరియు బెహరైన్ కు చెందిన ఒరిజినల్ వైట్ టెంపరరీ పాస్‌పోర్ట్ **నెం.ఎక్స్0635898 ఈసినెం.బిఎ ఐఆసి 5552971125** జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్ కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ వైట్ టెంపరరీ పాస్ పోర్ట్ పడి పోయినది. వెంటనే ఒరిజినల్ పాస్ పోర్ట్ కోసం వేతకగా దొరకలేదు. నా పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయ గలరని కోరిప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.
గిడ్ల విజయ లక్ష్మి
భర్త వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం.4-147,
మెయిన్ రోడ్,కొమానపల్లి,ముమ్మిడివరం మండలం,
డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్ నెం.63091 69305.

దస్తావేజులు పడిపోయినవి
పెద్దాపురం పట్టణం మంగళవారపు పేటకు చెందిన రాసంశెట్టి రామకృష్ణ పరమహంస S/o.లేటు రాసంశెట్టిసూర్యనారాయణ మూర్తి తెలియజేయునది ఏమనగా నాకు సామర్లకోట మండలం జల్లూరు గ్రామానికి చెందిన సర్వేనెంబర్ **131-7A-3** మరియు**131-7A-4**లలో రెండు ఎకరాలు భూమి కలదు. ఈ భూమికి సంబంధించిన దస్తావేజు నెంబర్ **1067-1978,** మరియు పెద్దాపురం పట్టణము మంగళవారం పేట రెవెన్యూ వార్డ్ నెంబర్ 11,చెందిన డోర్ నెంబర్ 15-10-3, **ఎసెస్ మెంట్ నెంబర్1062004631** ఇంటికి సంబంధించిన దస్తావేజులు తీసుకుని పెద్దాపురం నుండి కాకినాడకు బస్సులో ప్రయాణం చేస్తుండగా పడిపోయినవి. ఈ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది అడ్రస్ కు తెలియజేయ వలసిందిగా కోరుతున్నాను.
రాసంశెట్టి రామకృష్ణ పరమహంస
మంగళవారం పేట పెద్దాపురం- కాకినాడ జిల్లా
సెల్- 9342446528

ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కోర్ట్ (జూనియర్ డివిజన్),నిడదవోలు
E.P.No10/2024
O.S.No.159/2021
కొట్టి మురళీధరరావు ... డిక్రి హోల్డర్(D.H.R.)
వర్సస్
ఉక్కుసూరి వీర వెంకట సత్యనారాయణ ...జడ్జ్‌మెంట్ డెబ్టర్(J.D.R.)
To.
ఉక్కుసూరి వీర వెంకట సత్యనారాయణS/o వీర రాఘవరావు, హిందూ, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి: ఎలక్ట్రిషియన్, విజ్జేశ్వరం గ్రామం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
నోటీసు
పైన పేర్కొన్న **O.S.నెం.159/2021**లో డిక్రీ జారీ అయి, డిక్రీ అమలు కొరకు డిక్రీ హోల్డర్ ఈ **E.P. నెం.10/2024** ను దాఖలు చేయబడి ఉండి, మీకు పోస్ట్ ద్వారా, శ్రీ కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీరు ఉద్దేశ్యపూరకంగా నోటీసు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు ఆదేశమునుబట్టి, మీకు యీ పేపర్ ప్రచురణ ద్వారా ఈ నోటీసు జారీ చేయబడుచున్నది. మీరు గౌరవనీయ న్యాయస్థానం ముందు **28-08-2025** తేదీన ఉదయం **10.30** గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా హాజరు కావలసినది. హాజరుకాకపోతే, ఈ విషయము మీ గైర్హాజరీలోనే మీకు పరోక్షంగా కేసు నిర్ణయించబడును.
MD.మహేబాబ్
నిడదవోలు అడ్వకేట్
22-08-2025 డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది

అదనపు సివిల్ జడ్జి కోర్ట్ (జూనియర్ డివిజన్),నిడదవోలు
E.P.No.6/2025
O.S.No.53/2024
పల్లి వీర రాఘవులు ...డిక్రీహోల్డర్(D.H.R)
వర్సస్
దార్ల కోట సత్తిబాబు ...జడ్జ్‌మెంట్ డెబ్టర్(J.D.R.)
To.
దార్ల కోట సత్తిబాబు S/o రామారావు, హిందూ, వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి: బిజినెస్, ఇంటి. నెం.3-2A-16, పంగిడి రోడ్, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
నోటీసు
పైన పేర్కొన్న **O.S.నెం.53/2024** లో డిక్రీ జారీ అయి, డిక్రీ అమలు కొరకు డిక్రీ హోల్డర్ ఈ **E.P.నెం. 6/2025** ను దాఖలు చేయబడి ఉండి, మీకు పోస్ట్ ద్వారా, శ్రీ కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీరు ఉద్దేశ్యపూరకంగా నోటీసు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు ఆదేశమునుబట్టి, మీకు యీ పేపర్ ప్రచురణ ద్వారా ఈ నోటీసు జారీ చేయబడుచున్నది. మీరు గౌరవనీయ న్యాయస్థానం ముందు **25-08-2025** తేదీన ఉదయం **10.30** గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా హాజరు కావలసినది. హాజరుకాకపోతే, ఈ విషయము మీ గైర్హాజరీలోనే మీకు పరోక్షంగా కేసు నిర్ణయించబడును.
MD.మహేబాబ్
నిడదవోలు అడ్వకేట్
22-08-2025 డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది

MISSING LINK DOCUMENT
My Client Juthiga Satyavathi, W/o. Juthiga Naga Raju, D.No. 4-42, Chagallu, Chagallu Mandal, E.G.Dist., My client lost his **Original Link Document on 08-08-2025, i.e., Registered Link Document No. 1267/2007, SRO, Kovvuru** at Chagallu Main Road, when my client went to taking Xerox copies the said document, was falling down, I, therefore request the public to intimate the same to the below address.
NUKAVARAPU RAVI BABU
Advocate, Flat No. 101
Sri Lakshmi Durga Apartments,
Opp. BSNL Office, Kovvuru
E.G.Dt., Cell: 9908259687

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: ANAKAPALLI
M.O.P. 24/2025
Between:
Kolli Rajesh ...Petitioner
And:
Sri Gogulamatam Nanaji & 2 others ...Respondents
NOTICE
To,
Respondent No.1:
Sri Gogulamatam Nanaji,
S/o. Appa Rao, Hindu, aged 33 years, R/at D.No.1-13, Main Road, Surampalem Village, Rajavommangi Mandal, East Godavari District.
Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and other respondents for claiming compensation and the matter stands posted to **02-09-2025** for your appearance on that day at **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU,
CH. GEETHA,
Advocates
Narsipatnam, Anakapalli District.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P. 376 of 2020 in A.C.No.592 of 2013
Between:
M/s.Sriram Transport Finance Company Limited, Kakinada Branch-3, rep.by its Senior Executive and G.P.A. Holder
B.Govinda Rao ... **DHr.**
and
JDR: M.Sarada Devi and another W/o.Venkata Reddy, D.No.60-1-9, Jagannaickpur, Kakinada
పై నెంబరు గల అమలు గ్రంథములో 1వ **JDR** అయిన మీకు శ్రీ కోర్టు వారు **Order 21 R 64 & 66 CPC** ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం దీ.**26-08-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
P.రమాకాంత్, అడ్వకేట్,
డోర్ నెం.64-1ఏ-14, రాజానగర్ కాలనీ,
S.అచ్యుతాపురం, కాకినాడ. సెల్: 98492 15992

IN THE COURT OF THE VI ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P. 339 of 2024 in A.C.No.355 of 2014
Between:
M/s.Sriram Transport Finance Company Limited, Kakinada Branch-3, rep.by its Senior Executive and G.P.A. Holder
Manda Bhadra Rao ... **DHr.**
and
Bavisetty Krishna Veni and another ....**JDRs**
JDR 2: Bavisetty Venkateswara Rao
S/o.Veerraju, D.No.4-88, Panduru, Kakinada
పై నెంబరు గల అమలు గ్రంథములో 2వ **JDR** అయిన మీకు శ్రీ కోర్టు వారు **Order 21 Rule 22 CPC** ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం దీ.**15-09-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
P.రమాకాంత్, అడ్వకేట్,
డోర్ నెం.64-1ఏ-14, రాజానగర్ కాలనీ,
S.అచ్యుతాపురం, కాకినాడ. సెల్: 98492 15992